అనుదినం... జనస్వరం
నవతెలంగాణ
సమగ్ర తెలుగు దినపత్రిక

సభ్యులు, అధికారులు పాల్గొన్నారు.

# మంథని జెఎన్టీయూలో కబడ్డీ టోర్నమెంట్



**నవతెలంగాణ-రామగిరి**

మంథని జెఎన్టీయూలో నిర్వహించిన కబడ్డీ బి జోన్ స్థాయి పోటీల్లో మంథని జేఎన్టీయూ టీమ్ కైవసం చేసుకుంది. హోరాహోరీగా సాగిన ఫైనల్ మ్యాచ్‌లో మంథని జేఎన్టీయూ టీమ్, వరంగల్‌కుచెందిన వాగ్దేవి (అటానమస్) జట్టుపై (35/27) 8 పాయింట్ల తేడాతో విజయం సాధించింది. విజేతలకు కళాశాల ప్రిన్స్ పాల్ విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్లేయర్ బి. రఘుపతి (జెఎన్టియుఎం), ఉత్తమ రెయిడర్ డి వంశీ (వాగ్దేవి), ఉత్తమ డిఫెండర్లుగా శ్రీనివాస్, ప్రభాస్ (జెఎన్టీయుఎం)లు ఎంపికయ్యారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పిడి సునీల్ కుమార్, రెఫరీలు ముఖేష్కుమార్, సతీష్, క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

నమస్తే తెలంగాణ

# జేఎన్‌టీయూలో ముగిసిన కబడ్డీ పోటీలు

రామగిరి, జనవరి 26: స్థానిక జేఎన్‌టీయూ కబడ్డీ క్లబ్ నిర్వహించిన బీ జోన్ స్థాయి కబడ్డీ పోటీలు సోమవారం ముగిసాయి. ఫైనల్ పోటీలో మంథని జేఎన్‌టీయూ జట్టు, వరంగల్‌కు చెందిన వాగ్దేవి జట్టుపై 8 పాయింట్ల తేడాతో గెలిచింది. విజేతలకు కళాశాల ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఉత్తమ క్రీడాకారుడిగా బీ.రఘుపతి (మంథని జేఎన్‌టీయూ), ఉత్తమ రెయిడర్‌గా వంశీ (వాగ్దేవి), ఉత్తమ డిఫెండర్లుగా శ్రీనివాస్, ప్రభాస్ (జేఎన్‌టీయూ)లు ఎంపికయ్యారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో పీడీ సునీల్ కుమార్, రెఫరీలు ముఖేష్ కుమార్, సతీశ్ పాల్గొన్నారు.

27/01/2026 | Peddapalli | Page : 2
Source : https://epaper.ntnews.com/

ABN ఆంధ్రజ్యోతి

# కబడ్డీ టోర్నమెంట్ విజేతగా మంథని జేఎన్టీయూ జట్టు



గెలుపొందిన జట్టుతో ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్

రామగిరి, జనవరి 26 (ఆంధ్రజ్యోతి): జేఎన్టీయూ కబడ్డీ క్లబ్ ఆధ్వర్యంలో నిర్వహించిన బీ-జోన్ స్థాయి కబడ్డీ టోర్నమెంట్‌లో జేఎన్టీయూ (మంథని) జట్టు విజేతగా నిలిచింది. సోమవారం జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో వరంగల్ వాగ్దేవి (అటానమస్) జట్టుపై (35/27) పాయింట్ల తేడాతో నెగ్గింది. పోటీల్లో ఉత్తమ ప్లేయర్‌గా బీ. రఘుపతి(జేఎన్టీయూ), ఉత్తమరెయిడర్ వంశీ(వాగ్దేవి), ఉత్తమ డీ ఫెండర్లుగా శ్రీనివాస్,ప్రభాస్‌లు ఎంపికయ్యారు. విజేతలను ప్రిన్స్‌పాల్ విష్ణువర్ధన్ షీల్డ్‌ను అందించి అభినందనలు తెలిపారు. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ పింగిళి కృష్ణారెడ్డి, పీడీ సునీల్‌కుమార్, రెఫరీలు ముఖేష్‌కుమార్, సతీష్, క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

సాక్షి

# చదువుతోపాటు ఆటల్లో రాణించాలి



విజేతకు ట్రోఫీ అందిస్తున్న ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్

రామగిరి: విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమేనని మంథని జేఎన్టీయూ ప్రిన్సిపాల్ విష్ణువర్ధన్ అన్నారు. సర్ మోక్షగుండం విశ్వేశ్వరయ్య స్టేడియంలో సోమవారం కబడ్డీ క్లబ్ నిర్వహించిన బీ జోన్‌స్థాయి కబడ్డీ ఫైనల్ పోటీలకు ఆయన హాజరయ్యారు. మంథని జేఎన్టీయూ, వరంగల్ వాగ్దేవి జట్లు తలపడగా జేఎన్టీయూ జట్టు విజయం సాధించింది. ఉత్తమ ప్లేయర్‌గా మంథని జేఎన్టీయూకు చెందిన బి.రఘుపతి, ఉత్తమ రైడర్‌గా వరంగల్ వాగ్దేవికి చెందిన డి.వంశీ, ఉత్తమ డిఫెండర్లుగా మంథని జేఎన్టీయూకు చెందిన శ్రీనివాస్, ప్రభాస్ ఎంపికయ్యారు.

27/01/2026 | Peddapalli | Page : 9
Source : https://epaper.sakshi.com/

# కబడ్డీ విజేత మంథని జేఎన్టీయూ



విజేత జట్టుకు ట్రోఫీ అందజేస్తున్న జేఎన్టీయూ కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్

**కమాన్‌పూర్(సెంటినరీకాలనీ), న్యూస్‌టుడే:** పెద్దపల్లి జిల్లా రామగిరి మండలం పన్నూరులోని జేఎన్టీయూ ఇంజినీరింగ్ కళాశాలలో బీజోన్ స్థాయి కబడ్డీ పోటీల్లో ఫైనల్ మ్యాచ్‌ను సోమవారం నిర్వహించారు. వరంగల్‌కు చెందిన వాగ్దేవి(అటానమస్), మంథని జేఎన్టీయూ ఇంజినీరింగ్ జట్లు ఫైనల్‌లో పోటీపడగా మంథని జేఎన్టీయూ జట్టు విజేతగా నిలిచింది. హోరాహోరీగా జరిగిన ఫైనల్ మ్యాచ్‌లో మంథని(35/27) 8 పాయింట్ల తేడాతో గెలుపొందింది. విజేతకు కళాశాల ప్రిన్సిపల్ విష్ణువర్ధన్ బహుమతులు అందజేశారు. ఉత్తమ ప్లేయర్‌గా రఘుపతి(జేఎన్టీయూ), ఉత్తమ రైడర్‌గా వంశీ(వాగ్దేవి), ఉత్తమ డిఫెండర్‌గా శ్రీనివాస్, ప్రభాస్(జేఎన్టీయూ) నిలిచారు. ఉమ్మడి కరీంనగర్, వరంగల్, ఖమ్మం జిల్లాలోని జేఎన్టీయూ పరిధిలోని బీటెక్, ఎంబీఏ, ఎంసీఏ, ఫార్మసీ కళాశాలలకు చెందిన 8 జట్లు పాల్గొన్నాయి. కళాశాల ఫిజికల్ డైరెక్టర్ కృష్ణారెడ్డి, పీడీ సునీల్‌కుమార్, రెఫరీలు ముఖేష్‌కుమార్, సతీశ్, క్లబ్ నిర్వాహకులు పాల్గొన్నారు.

## చికెన్ ధరలు

(కిలో వెల రూపాయలలో)

వెన్‌కాబ్

| | |
|---|---|
| ఫాం: | 135 |
| రిటైల్: | 162 |
| డ్రెస్డ్: | 235 |
| స్కిన్‌లెస్: | 267 |